# నూతన ఆవిష్కరణలు చేయాలి

**• ఓయూ ఫిజిక్స్ విభాగం హెచ్ ఓడి డాక్టర్ ఎం.ప్రసాద్**







**హైదరాబాద్ మార్చి 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను పెంచుతాయని ఉస్మానియా యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగం హెచ్ ఓడీ డాక్టర్ ఎం.ప్రసాద్ అన్నారు. జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డి. జోసఫిన్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నారాయణగూడ లోని పద్మశాలి భవన్ లో 'న్యూరోనోవా సైన్స్ ఫెస్ట్' ను నిర్వహించారు. విద్యార్థులు రూపొందించి ప్రదర్శించిన ప్రాజెక్టులను ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పరిశోధనలపైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉందన్నారు. డిగ్రీ చదివే విద్యార్థులు పరిశోధనా రంగంపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. యువత తమ బాధ్యతలను గుర్తించి సరైన మార్గంలో పయనించాలని కోరారు. కొత్త పరిశోధనలు చేస్తూ విద్యార్థులు శాస్త్రవేత్తల స్థాయికి ఎదగాలని అన్నారు. మానవ వికాసానికి కొత్తక్రొత్త ఆవిష్కరణలు జరపవలసి ఉంటుందని అన్నారు. విద్యార్థి దశలో పరిశోధన తత్వాన్ని విజ్ఞాన ప్రదర్శనల ద్వారా చేకూరుతుందని అతను చెప్పారు. ప్రతి విద్యార్థి విజ్ఞాన ప్రదర్శన పోటీలో పాల్గొని తన విజ్ఞతను ప్రదర్శించాలని అన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ర్యాంప్ వాక్ ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో జాగృతి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఓ.శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ డి. జోసఫిన్ రెడ్డి, కార్యదర్శి ఎ. శశికిరణ్ రెడ్డి, ఎన్. నీతారెడ్డి, సంతోష్ రెడ్డి, మధుసూధన్, ఓప శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తగలబడుతున్న డంపింగ్ యార్డ్

**• వ్యాపిస్తున్న దట్టమైన పొగ.. ఇబ్బంది పడుతున్న ప్రజలు**



**కల్లూరు, మార్చి 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మున్సిపాలిటీ పరిధిలో ఖాన్ ఖాన్ పేట రెవిన్యూలో సాగర్ కెనాల్ పక్కన ఉన్న డంపింగ్ యార్డ్ లో మంటలు చెలరేగి దట్టమైన పొగ వ్యాపించి దుర్గంధం వెదజల్లుతుంది. ఈ దుర్గంధంతో అంబేద్కర్ నగర్, ఖాన్ ఖాన్ పేట ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెదజల్లుతున్న దుర్గంధంతో శ్వాసకోశ వ్యాధులతో ప్రజలు ప్రాణాలు హరించేలా ఉన్నాయి. గత మూడు రోజులుగా డంపింగ్ యార్డ్ కు నిప్పంటుకొని మంటలు వ్యాపిస్తున్నాయి. గురువారం మున్సిపాలిటీ చైర్మన్ దరావత్ మోహన్ నాయక్, 3వ వార్డు కౌన్సిలర్ దాసరి సుధారాణి, స్థానిక నాయకులు , అధికారులు డంపింగ్ యార్డ్ ను పరిశీలించి వేరే స్థలానికి మార్చాలని స్థల పరిశీలించటం జరిగింది. శుక్రవారం సాయంత్రం అకస్మాత్తుగా దట్టమైన మంటలు అలుముకుని మంటల్లో డంపింగ్ యార్డ్ తగలబడిపోయింది. మంటలు వ్యాపిస్తున్న కూడా మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ కరువైందని మంటలు ఆర్పే ప్రయత్నం కూడా చేయలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మంటలు ఆర్పి ప్రాణాలు కాపాడాలని వేడుకుంటున్నారు. మూడు రోజుల నుండి డంపింగ్ యార్డ్ తగలబడుతున్న మంటలు ఆర్పే ప్రయత్నం చేయలేదని స్థానికులు అధికారులపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, తగు చర్యలు తీసుకోని తమ ప్రాణాలు కాపాడాలని స్థానిక ప్రజలు వేడుకుంటు న్నారు. డంపింగ్ యార్డ్ లో మంటలు వల్ల పక్కనే ఉన్న మినీ స్టేడియంలో వాకింగ్ చేస్తున్న వాకర్లు మంటలతో వ్యాపించి పొగ వల్ల ఇబ్బంది పడుతున్నారు. ఒకేసారి మంచు కమ్మినట్టు స్టేడియంలో పొగ వ్యాపించడంతో వాకర్లు ఇబ్బంది పడ్డారు డంపింగ్ యార్డ్ మంటలు ఆర్పి ఖాన్ ఖాన్ పేట , అంబేద్కర్ నగర్ వాసుల ఆవేదన అర్థం చేసుకొని డంపింగ్ యార్డ్ ను వేరే స్థలానికి మార్చి ప్రాణాలు కాపాడాలని అధికారులను వేడుకుంటున్నారు.

# విద్యార్థినిలు ఆత్మ స్థైర్యంతో అన్ని రంగాల్లో ముందుండాలి

**• ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ షాహిదాబాను**




**ఏపీ: అన్నమయ్య జిల్లా: పుంగనూరు: మార్చి 6 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** పుంగనూరు పట్టణంలోని శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ షాహిదాబాను మాట్లాడుతూ విద్యార్థినిలు ఆత్మ స్థైర్యంతో అన్ని రంగాలలో ముందుండాలని ఆమె తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు.సమాజ విలువలు, నైపుణ్యత గురించి మరియు ఉన్నత చదువులు అభ్యసించే మార్గదర్శకాలను, మహిళల హక్కులపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ టి. శ్రీనివాస్, యోగా ట్రైనర్ వనిత అధ్యాపకులు కే అనిల్ కుమార్ ,సోమరాజు, పవిత్ర, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.


# పద్మ కుటుంబాన్ని పరామర్శించిన వివేక్

**మహబూబాబాద్ మార్చి 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పులి పద్మ కుటుంబాన్ని డి ఎస్ ఎఫ్ ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వివేక్ పరామర్శించారు.మహబూబాబాద్ బాలికల ఆశ్రమ పాఠశాల వార్డెన్ పులి పద్మ భర్త పులి హనుమంతు బాబు ఇటీవల మృతి చెందగా శుక్రవారం డి ఎస్ ఎఫ్ ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ రంగశాయి పేటలోని వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన పులి హనుమంతు బాబు మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. ఇలాంటి కష్ట సమయంలో కుటుంబానికి మనోధైర్యం కలగాలని కోరుతూ, మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు."పులి హనుమంతు బాబు మరణం బాధాకరం. వారి కుటుంబానికి ఈ లోటు తీరనిది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి వెంట డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి కెలోత్ సాయికుమార్, బి ఎస్ ఎన్ ఎల్ శ్రీను,కోశాధికారి గూగులోతు సూర్య ప్రకాష్,జిల్లా ఇంచార్జి శ్రీకాంత్,డాక్టర్ వివేక్ పిఆర్ఓ శివవర్మ, మల్లం వంశీ కృష్ణ,రమేష్,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.




# గడ్డి లోడుతో వెళ్తున్న లారీలో చెలరేగిన మంటలు..

**• స్థానికులు చాకచోక్యంతో తప్పిన పెను ప్రమాదం**



**ఏపీ: అన్నమయ్య జిల్లా: పుంగనూరు: మార్చి 6 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** పుంగనూరు నియోజకవర్గం సోమల మండలం కందూరు గ్రామ సమీపంలో శుక్రవారం ఓ లారీలో మంటలు చెలరేగి అగ్ని ప్రమాదం సంభవించింది. బద్వేల్ నుండి వరిగడ్డి లోడుతో పుంగనూరు వైపుకు వస్తున్న లారీపై విద్యుత్ తీగలు తగిలి షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగాయి. వెంటనే గమనించిన స్థానికులు గడ్డి లోడుతో ఉన్న లారీని సమీపంలో గల చెరువులో దింపి జెసిబిల సహాయంతో నీటిని చల్లి మంటలను పూర్తిగా అదుపుచేశారు. లారీలో ఉన్న గడ్డి పూర్తిగా దగ్ధమైంది. చాకచక్యంగా వ్యవహరించడంతో లారీకి ఎటువంటి ప్రమాదం సంభవించలేదని స్థానికులు వెల్లడించారు.

# శ్రీ సుగుటూరు గంగమ్మ జాతరకు చాటింపు



**ఏపీ: అన్నమయ్య జిల్లా: పుంగనూరు: మార్చి 6 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** పుంగనూరు పట్టణంలో ఈ నెల 10, 11వ తేదీ లలో జరుగు శ్రీ సుగుటూరు గంగమ్మ జాతరకు శుక్రవారం రాత్రి పట్టణంలో చాటింపు వేశారు. నగరిలో వెలసిన అమ్మవారి ఆలయం వద్ద జమీందారీ వంశీకుల ఆధ్వర్యంలో పూజ కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి ఆలయం వద్ద చాటింపు వేయడం ఆనవాయితీ అని జమీందారీ వంశస్థులు సోమశేఖర్ రాయల్ మల్లికార్జున్ రాయల్ వీరేంద్ర రాయల్ తెలిపారు. తోటి, ఆశాది , నీరు గట్టు, కులస్తులు మరియు. సుగుటూరు గంగమ్మ సేవా సంఘం వారు పాల్గొన్నారు.

# మల్లంపల్లి మండల బీజేపీ అధ్యక్షునిగా బైకానీ మహేందర్ యాదవ్ నియామకం...





**మల్లంపల్లి మండల ప్రతినిధి, మార్చి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా: భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీ సిరికొండ బలరాం పార్టీ బలోపేతంలో భాగంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా గుర్తింపు పొందిన శ్రీ బైకానీ మహేందర్ యాదవ్ ను నూతనంగా ఏర్పడిన జెడి మల్లంపల్లి మండల మొదటి అధ్యక్షునిగా నియమిస్తూ శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. **ప్రస్థానం:** సామాన్య కార్యకర్తగా ప్రయాణాన్ని ప్రారంభించిన మహేందర్ యాదవ్, గతంలో బూత్ అధ్యక్షునిగా, ములుగు మండల ఉపాధ్యక్షునిగా మరియు జనరల్ సెక్రటరీగా విశేష సేవలు అందించారు. ఆయన పనితీరును గుర్తించి జిల్లా నాయకత్వం ఈ బాధ్యతను అప్పగించింది. ఈ సందర్భంగా మహేందర్ యాదవ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం గారికి, జిల్లా మరియు రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా, ప్రజా సమస్యలపై పోరాడుతూ మల్లంపల్లి మండలంలో బీజేపీని మరింత బలోపేతం చేస్తానని ఆయన పేర్కొన్నారు. **పాల్గొన్న నాయకులు:** ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి శీలమంతుల రవీంద్ర చారి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు దండిగా వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి జంగిశెట్టి రాజ్ కుమార్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి హరీష్, సీనియర్ నాయకులు బొమ్మ రాతి సారన్న, పోతరాజు రమేష్, ఎండిగా రాజు, కందునూరి కార్తీక్ తదితరులు పాల్గొని నూతన అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతు కోసం ప్రవేశపెట్టిన పథకాలపై అవగాహన

**• ప్రధాన మంత్రి పోస్ట్ బడ్జెట్ సెమినార్**





**కల్లూరు, మార్చి 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలో ముచారం రైతు వేదికలో ప్రధాన మంత్రి పోస్ట్ బడ్జెట్ సెమినార్ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిని ఎం రూప అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా వచ్చిన సందర్భంగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. సెమినార్ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో రైతుల కోసం ప్రవేశపెట్టిన పథకా లు, వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలు, పంట ఉత్పాదకత పెంపు, సహజ వ్యవసాయం, రైతులకు అందుబాటులో ఉన్న రుణ సౌకర్యాలు, ఇతర సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ముచారం గ్రామ సర్పంచ్ కొట్టమ్మ, ఒబులరావు బంజర్ గ్రామ సర్పంచ్ అనురాధ, కల్లూరు మండల ఎంఏఓ, ఏఈఓ లు పాటు రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మున్సిపాలిటీలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికకు ప్రతిజ్ఞ

**• చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్**




**కల్లూరు, మార్చి 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతంగా పూర్తి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమం మున్సిపాలిటీ కార్యాలయం నుండి మెయిన్ సెంటర్ వరకు ర్యాలీ ప్రదర్శనలో స్థానిక ప్రజలు, అధికారులు, ఎన్నికైన ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ 99 రోజుల ప్రణాళిక ప్రజల సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, శుభ్రతా కార్యక్రమాలు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు, పార్కులు, వాటర్ సప్లై వంటి కీలక అంశాలపై దృష్టి సారిస్తుందని చైర్మన్ మోహన్ నాయక్ తెలిపారు. ప్రజల పాలన అంటే ప్రతి ఒక్కరి ఇంటి ముందు మార్పు తీసుకురావడం. ఈ 99 రోజుల్లో మా ప్రణాళికను వంద శాతం పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏం రామ దుర్గారెడ్డి, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ లు ఉబ్బన రాంబాబు, బీరవల్లి మాధవ్, మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, నాయకులు ఖమ్మంపాటి వీరస్వామి, కృష్ణశీశెట్టి కొండల్, జిల్లెల్ల భాస్కర్, యాస శ్రీకాంత్, టౌన్ అధ్యక్షులు ఉస్మాన్ మున్సిపాలిటీ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



